ప్రజాశక్తి

బుధవారం 18 జూన్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

రాలిపోతున్న రైతులు



నాదెండ్ల మండలంలో ఆత్మహత్య చేసుకున్న రైతుకు నివాళులర్పిస్తున్న వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు

- పల్నాడు జిల్లాలో ఒకేరోజు ముగ్గురు ఆత్మహత్య
- పురుగుమందు తాగి ఇద్దరు, ఉరివేసుకొని మరొకరు
- అప్పుల భారంతో పెరుగుతున్న ఆర్థిక సంక్షోభం
- మిర్చి, పొగాకు, అపరాల ధరల తగ్గుదలతో తల్లడిల్లుతున్న రైతు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి/ నాదెండ్ల/ చిలకలూరిపేట

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పంటలకు ధరలు భారీగా తగ్గడంతో ఎక్కువ మంది రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. నష్టాలతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇందుకు నిదర్శనంగానే పల్నాడు జిల్లాలో మంగళవారం ఒక్కరోజే ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ విషాధ ఘటనలు రైతుల్లో తీవ్ర కలకలం రేపాయి. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలో ఇద్దరు రైతులు, ఈపూరు మండలం కొచ్చెర్లలో మరోరైతు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నాదెండ్లలోని రామాపురం కాలనీకి చెందిన నస్యం ఆదినారాయణ (45), తూబాడుకు చెందిన చిరుబోయిన గోపాలరావు (43) పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈపూరు మండలం కొచ్చెర్లకు చెందిన బండి కొండయ్య (52) పొలాలలో చెట్టుకు ఉరేసుకున్నాడు.

ఈ ఏడాది ఉమ్మడి గుంటూరు జిల్లాలో పండించిన ప్రధాన పంటల్లో పొగాకు, మిర్చి, అపరాల ధరలు భారీగా పడిపోయాయి. ఒక్కోరైతు సగటున ఎకరాకు రూ.లక్ష వరకు నష్టపోయాడు. రైతులను ఆదుకుంటామని, మద్దతు ధరలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. ప్రధాన వాణిజ్య పంటలతోపాటు వరి, పత్తి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది కనీస మద్దతు ధరలు దక్కలేదు. పాలకుల మభ్యపెట్టే మాటలు, కాలయాపన చేసే నిర్ణయాలు, కప్పదాటు వైఖరి రైతులను తీవ్రంగా క్షోభకు గురిచేస్తోంది.

మిర్చి రైతు ఈ ఏడాది క్వింటాళ్‌కు రూ.6 వేల నుంచి రూ.10 వేలు కోల్పోయారు. మిర్చి సీజన్ ప్రారంభంలో ధరలు తగ్గితే దాదాపు ఆరు నెలల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రైతుకు రూపాయి సాయం చేసింది లేదంటే ఎంత నిర్లక్ష్యం కన్పిస్తుందో తేటతెల్లం అవుతోంది. పొగాకు విషయంలోనూ నాలుగు నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం మొక్కుబడి చర్యలు మినహా క్షేత్రస్థాయిలో రైతులకు దక్కిన ఫలితాలు ఏమిటన్నదీ పెద్ద ప్రశ్నగా మిగిలింది. పొగాకు కొనుగోలు విషయంలో కంపెనీల కప్పదాటు వైఖరి, ప్రభుత్వాలు ఉదాశీనత వెరసి రైతులను తీవ్రంగా నష్టపరిచాయి. చివరికి ఆత్మహత్యలు చేసుకుంటే పరామర్శలకు రావడం తప్ప యంత్రాంగం తన నిర్లక్ష్యవైఖరిని ఏమాత్రం విడనాడటం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా దక్కక, చేసిన అప్పులు తీర్చలేక రైతులు అల్లాడిపోతున్నారు. వ్యవసాయంపై మమకారంతో అప్పులు చేసి

▶ 2లో



ప్రదర్శనలో వామపక్ష పార్టీల శ్రేణులు

యుద్ధం వద్దు.. శాంతి కావాలి..

పాలస్తీనాకు సంఘీభావంగా వామపక్షాల ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేపట్టిన మారణహోమాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ ఆధ్వర్యంలో ఆ పార్టీల శ్రేణులు మంగళవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టాయి. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతిని కాంక్షిస్తూ సాగిన ప్రదర్శనలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.హరిప్రసాద్, సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి మాట్లాడారు. అమెరికన్ సామ్రాజ్యవాదామే యుద్ధాలకు కారణమని, ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలనే దురుద్దేశంతో ఈ యుద్ధాలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కారణం అవుతున్నాడని విమర్శించారు. గాజాలో జరిగిన దాడుల్లో ఇప్పటివరకు 55 లక్షల మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆస్పత్రులు, పాఠశాలలు, శరణార్థుల ఆశ్రయాలపై దాడి చేయడం మానవత్వానికి వ్యతిరేకమన్నారు. ఇది ఒక రకంగా జాతి నిర్మూలనేనని మండిపడ్డారు. పాలస్తీనా ప్రజలకు అందాల్సిన మానవతా సహాయక నౌకపై అంతర్జాతీయ జలాల్లో దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. వాలంటీర్లను వెంటనే విడుదల చేయాలని, గాజాకు నిర్బంధం లేకుండా



మాట్లాడుతున్న నళినీకాంత్

▶ 2లో

గుడి పేరుతో ఇళ్లు తొలగించే కుట్ర

మల్కాపురం ఎస్టీ కాలనీ వాసుల అభ్యంతరం - రసాబాసగా గ్రామసభ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామం మల్కాపురం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. అరుపులు, కేకలు,వాగ్వావాదాలు జరిగాయి. గ్రామసభకు ప్రత్యేక అధికారిగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎంఎస్‌కె రేష్మ హాజరయ్యారు. సభ ప్రారంభం కాగానే పంచాయతీ కార్యదర్శి కె.సాంబశివరావు సభకు వచ్చిన అర్జీల గురించి వివరించారు. ఎస్టీ కాలనీకి చెందిన కొంతమంది మాట్లాడుతూ కాలనీలోని అతి పురాతన శివాలయం, శిలా శాసనాల పున:నిర్మాణం పేరుతో ఎన్నో ఏళ్లుగా తాము నివాసం ఉంటున్న ఇళ్ల తొలగింపునకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. మాజీ సర్పంచ్ వేజెండ్ల శివప్రసాద్ మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇళ్లు తొలగించబోరని చెప్పారు. దీనిపై కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇళ్లు తొలగించరనే హామీపత్రం ఇవ్వాలని శివప్రసాద్‌ను అడిగారు. ఈ దశలో ప్రశిస్తున్న వారిని పోలీసులు సభ నుంచి బలవంతంగా బయటికి తీసుకెళ్లారు. గోచిపాత డేవిడ్ మాట్లాడుతూ పంచాయతీ, దేవాదాయ, సిఆర్‌డిఎ అనుమతి లేకుండా కొంతమంది

▶ 2లో



గ్రామసభలో వాగ్వాదం



విలేకర్లతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

జగన్‌తోపాటు 100 మందికే అనుమతి

శాంతిభద్రతలకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు : పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యటనకు 100 మందికే అనుమతిచ్చినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలిపారు. సత్తెనపల్లి డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరావు విగ్రహావిష్కరణకు జగన్మోహన్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఆయన కాన్వాయ్‌తో పాటు మూడు కార్లకే అనుమతి ఉందని చెప్పారు. ఆయనతోపాటు వందమందికి అనుమతి ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్పీ వెంట ఎఎస్పీ సంతోష్, సత్తెనపల్లి, గురజాల డీఎస్పీలు హనుమంతురావు, జగదీష్ ఉన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి విడదల రజిని

పల్నాడులో జగన్ పర్యటన ఖాయం

మాజీ మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలీసుల వేధింపులు భరించలేకే వైసిపి నాయకుడు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, ఆయన కుటుంబానికి భరోసా ఇవ్వడానికి వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కచ్చితంగా వస్తారని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటన అనుమతి కోసం మంగళవారం ఆమెతోపాటు మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి కలిసి నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.శ్రీనివాసరావును కలిశారు. అనంతరం మీడియాతో రజిని మాట్లాడేతై జగన్ ప్రజల్లోకి వస్తున్నాడంటే జనం ఆగరని పోలీసులు రకరకాలుగా వేధిస్తున్నారన్నారని అన్నారు. జగన్ పర్యటనను విఫలం చేయడానికి కూటమి

▶ 2లో

పేదింటి తల్లుల ఆత్మగౌరవం 'తల్లికి వందనం' : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - వెల్దుర్తి


విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పేదింటి తల్లుల ఆత్మగౌరవం 'తల్లికి వందనం' పథకమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కంటే రెట్టింపు మిన్నగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని, జగన్ పాలనలో 42 లక్షల 61 వేల 965 మంది విద్యార్థులకు అమ్మఒడి కింద రూ.5 వేల 540 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ద్వారా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు రూ.10 వేల 91 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు అదనంగా అందించామన్నారు. పింఛన్లు, మత్స్యకారుల అందించే భృతి, అన్నదాత సుఖీభవ వంటి వాటికి గత ప్రభుత్వంతో పొల్చుకుంటే రెట్టింపు నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో అమలు అవుతున్న పథకాలపై వైసిపి నాయకులకు దమ్ముంటే చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. తల్లికి వందనంలో పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన రూ.2 వేలు లోకేష్ జేబులోకి వెళ్తున్నాయని వైసిపి విమర్శిస్తోందని, మరి గత ప్రభుత్వంలో అదే తరహాలో కేటాయించిన డబ్బులు ఎవరి జేబులోకి వెళ్లాయని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వంటి అనేక అంశాల్లో ఎక్కడా రాజీపడకుండా విద్యార్థులకు అందజేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం జగన్ రెడ్డి చిక్కిల నుంచి ట్యాబుల వరకు చేసిన స్కాంలు ప్రజలకు తెలుసన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రమాణం ఆగస్టు 15 నుంచి అమలవుతుందని, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతిఇంటికీ రక్షిత నీటి సరఫరా నిరంతరం ప్రక్రియ అని చెప్పారు.

నకిలీ విత్తనాలను అరికట్టండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


శ్రీనివాసరావును సత్కరిస్తున్న స్వామి

నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని మార్కెట్ యార్డు చైర్మన్ పూనాటి శ్రీనివాసరావును వినియోగదారుల సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు కుంచాల స్వామి కోరారు. ఈ మేరకు శ్రీనివాసరావును మంగళవారం సత్కరించారు. అనంతరం వినతిపత్రం ఇచ్చిన ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా నకిలీ విత్తనాల వ్యాపారులకు అడ్డాగా మారిందని, ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ మొదలవ్వగానే కొన్ని పేరొందిన బ్రాండెడ్ కంపెనీల పేర్లతో నకిలీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు, ఎరువులు విచ్చలవిడిగా రైతులకు విక్రయించి సొమ్ము చేసుకోవటం అక్రమ వ్యాపారులకు ఆనవాయితీగా మారిందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిని, మద్దతు ధరలు రాక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే కొంతమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ వ్యాపారులను గుర్తించి తక్షణమే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులచే తనిఖీలు చేయించాలని, వారిపై మనీ లాండరింగ్, పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని కోరారు. దీనికి శ్రీనివాసరావు స్పందిస్తూ తాను రైతుకుటుంబానికి చెందిన వాడినని, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గంగిరెడ్డి పాల్గొన్నారు.

రాలిపోతున్న రైతులు

(మొదటి పేజీ తరువాయి)

కూడా పంటలు పండించడం ఉమ్మడి జిల్లా రైతాంగానికి ఎప్పటి నుంచో ఆనవాయితీగా వస్తోంది. 2019 నుంచి 2024 వరకు వాణిజ్య పంటలకు కొంత మేరకు మంచి ధరలు రావడంతో రైతులు నిలదొక్కుకున్నా గతేడాది కాలంలో మళ్లీ సంక్షోభం ప్రారంభమైంది.

సేద్యంపై మమకారం...

మండల కేంద్రమైన నాదెండ్ల రామాపురం కాలనీకి చెందిన ఆదినారాయణ ఎకరంన్నర సొంత పొలంతోపాటు 70 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఈ ఏడాది 70 ఎకరాల్లో పత్తి, మిర్చి, శనగ, పొగాకు సాగు చేశాడు. ఎప్పుడు 10 మందికి సాయం చేయాలనేవాడని, వ్యవసాయంపై తొలగని మమకారంతో ఎంత ఖర్చయినా సాగుకు మొగ్గుచూపేవాడని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ఏడాది పెరిగిన పెట్టుబడులు, సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడులు, ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయారు. సుమారు రూ.50-80 లక్షల వరకు అప్పులున్నాయి. సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటి నుండి ద్విచక్రవాహనంపై వెళ్లిన ఆదినారాయణ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మంగళవారం తెల్లవారు జామున మతదేహాన్ని చూసిన వారు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.

తూబాడుకు చెందిన గోపాలరావు వ్యవసాయ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన సొంత పొలం 30 సెంట్లు ఉండగా ప్రతి ఏటా కొంత భూమి కౌలుకు తీసుకుని పంటలు సాగుచేస్తున్నాడు. ఈ ఏడాది ఐదెకరాల్లో మిర్చి, పదెకరాల్లో పొగాకు సాగు చేశాడు. పంట కొనేవారు లేకపోవటంతో ఇంటి సమీపంలోనే పొగాకు నిల్వచేసి పట్టలు కప్పి భద్రపరిచాడు. ధరలు రాక నష్టపోయిన ఆయన అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. గోపాలరావు సోమవారం సాయంత్రం తన ద్విచక్రవాహనం తీసుకుని ఇంటి నుండి వెళ్లాడు. మంగళవారం ఉదయం పడమర పొలం వెళ్లే డొంక రోడ్డులో విగతజీవిగా కనిపించటంతో కుటుంబ సభ్యులకు తోటి రైతులు సమాచారమిచ్చారు. గోపాలరావుకు భార్య భవానీ, కుమారులు వెంకటేష్, గంగాధర్ ఉన్నారు.

ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన బండి కొండయ్య (52)కు సొంత పొలం లేకపోవడంతో ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి, పొగాకు, వరి పంటలను సాగు చేశాడు. పెట్టుబడి కోసం అప్పులు చేశాడు. పంటలు దిగుబడి సరిగా రాకపోవడం, పండిన పంటకు మద్దతు ధర లేకపోవడంతో అప్పులు తీర్చలేక కుంగిపోయాడు. మనస్థాపానికి గురైన ఆయన గ్రామానికి సమీపంలోని పొలాలలో చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు.

పలువురు నేతల పరామర్శ

ఆత్మహత్య చేసుకున్న రైతులు గోపాలరావు, ఆదినారాయణ కుటుంబాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, వ్యవసాయ శాఖ అధికారులు, మాజీ మంత్రి విడదల రజిని, పలువురు రైతు సంఘం నాయకులు పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం అందించాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

యుద్ధం వద్దు.. శాంతి కావాలి..

(మొదటి పేజీ తరువాయి)

సహాయం అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రపంచ శాంతి కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదగా పోవడం దుర్మార్గమన్నారు. భారత ప్రభుత్వం పాలస్తీనా పట్ల తన చారిత్రాత్మక మద్దతును మరిచి, ఇజ్రాయెల్ అక్రమ చర్యలపై నిశ్శబ్దంగా ఉండడం నిరాశ కలిగిస్తోందన్నారు. అలీన విధానానికి మోడీ తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. ఇజ్రాయెల్‌తో ఉన్న సైనిక-భద్రతా ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, శాంతి చర్చలు జరిపి యుద్ధాన్ని ఆపే దిశగా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని డిమాండ్ చేశారు. యుద్ధం ఆపి, శాంతి నెలకొల్పాలని కోరారు. నిరసనలో వామపక్ష పార్టీల నాయకులు డి.లక్ష్మీనారాయణ, బి.ముత్యాలరావు, బి.లక్ష్మణరావు, ఎల్.అరుణ, బి.శ్రీనివాస్‌రావు, చీష్టి, మస్తాన్, వి.రాధాకృష్ణమూర్తి, ఎం.హనుమంతరావు, ఎ.అరుణ్‌కుమార్, ఆర్.అంజిబాబు, జి.లక్ష్మి, శశి, ఎన్.చిన్న, జె.చైతన్య, సుభాని, ఐ.వెంకటేశ్వరరావు, బాబర్, జగన్నాథం, యోగయ్య, టి.శ్రీనివాసరావు, వామపక్ష శ్రేణులు పాల్గొన్నారు.



ప్రశ్నిస్తున్న వారిని సభ నుంచి బయటికి తీసుకువస్తున్న పోలీసులు, మౌనంగా నిలబడి చూస్తున్న ప్రత్యేకాధికారి రేష్మ

గుడి పేరుతో ఇళ్లు తొలగించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టారాజ్యంగా గుడి పున:నిర్మాణమంటూ శంకుస్థాపన చేయడం సబబు కాదన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో కమిటీని నియమించాలని, ఆ కమిటీ సూచనల మేరకే పనులు జరగాలే తప్ప ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరించడం మంచిదికాదని చెప్పారు. డాక్టర్ భవానీ మాట్లాడుతూ నిధులు, కీర్తి కోసం తాము గుడి పున:నిర్మాణానికి శంకుస్థాపన చేయలేదన్నారు. అందరి అనుమతులు తీసుకుంటామన్నారు. గొడవ పెరుగుతుండడంతో కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ సభలో చర్చించిన అంశాలను, అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని, వారి సూచనల మేరకు మరోసారి గ్రామసభ నిర్వహిస్తామని చెప్పి సభను ముగించారు. సభ ముగిశాక కూడా అరుపులు,కేకలు ఆగలేదు.

నోరు మెదపని ప్రత్యేకాధికారి..

గ్రామసభకు ప్రత్యేకాధికారిగా వ్యవహరించిన ఎంఎస్‌కె రేష్మ సభ ప్రారంభం నుంచి ముగిసే వరకు నోరు మెదపలేదు. సభలో అరుపులు, కేకలు మొదలుకాగానే కుర్చీ మీదనుంచి లేచి పక్కకు వెళ్లి నిలబడ్డారు. ప్రేక్షకురాలిగా మౌనంగా చూస్తూ నిలుచుండిపోయారు.

తాగునీటి కోసం మందడంలో ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధానిలో తాగునీటి కోసం మహిళలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. రాష్ట్ర సచివాలయానికి కూతవేటు దూరంలో ఉన్న రాజధాని గ్రామం మందడంలో తాగునీరు కోసం మహిళలు మంగళవారం రోడ్డుపై బైఠాయించారు. స్థానిక గచ్చు సెంటర్ కు చెందిన మహిళలు తమకు తాగునీరు సక్రమంగా అందడం లేదంటూ రోడ్డెక్కారు. 'నీళ్ల సక్రమంగా రావు..పంచాయతీ అధికారులు వాళ్లకు ఇష్టమొచ్చినప్పుడు నీరు సరఫరా చేస్తారు..అవి కూడా మురుగునీరు..' అంటూ వాపోయారు. మురుగునీరును బక్కెట్లలో తెచ్చి చూపారు. మూడు నెలల నుంచి మురుగునీరు వస్తోందని అధికారులకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదని మండిపడ్డారు. మురుగునీరు వస్తోందని చెబితే నీటి పరీక్షల కోసమంటూ ఖాళీ బాటిళ్లలో నీరు నింపుకొని పోవడమే తప్ప చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగునీరు వల్ల రోగాలు, వంటిపై దద్దుర్లు వస్తున్నాయన్నారు. మహిళల ఆందోళనతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.



అరాచక శక్తులకు ప్రోత్సాహం తగదు

బోగస్ సర్వేలతో వైసిపి నాయకులు, కార్యకర్తలకు నష్టపోయారు : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ విమర్శ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : సమాజంలో అరాచక శక్తులకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి అండగా నిలబడి ప్రోత్సహించడం వైఎస్ జగన్‌కు అలవాటుగా మారిందని సత్తెనపల్లిఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. గుంటూరులోని తన నివాసంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెంటపాళ్ల గ్రామంలో వైసిపి నాయకుడు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు ఆ పార్టీ అధినేత జగన్ పరోక్షంగా కారణమన్నారు. 2024 పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే కొన్ని సర్వే సంస్థల ద్వారా మళ్లీ వైసిపి ఘన విజయం సాధిస్తుందని తప్పుడు సమాచారం ఇచ్చి వైసిపి నాయకులు, కార్యకర్తలతో బెట్టింగ్‌లు పెట్టించారని తెలిపారు. వైసిపి ఓడిపోయి టిడిపి కూటమి గెలవడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఇందులో భాగంగానే నాగమల్లేశ్వరరావు రూ.10 లక్షల సొమ్ముతో రూ.కోటి వరకు బెట్టింగులు పెట్టి నష్టపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. కొన్ని సినిమాల్లో విలన్ క్యారక్టర్లు కొంత మందిని చంపి తెల్లారి వచ్చి దండలు వేసినట్టు జగన్ వైఖరి ఉందన్నారు. జగన్ బోగస్ సర్వేలను నమ్మి వేలాది మంది కార్యకర్తలు బెట్టింగులు పెట్టి నష్టపోతే ఈ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై మోపడం ఏమిటన్నారు. 2024 జూన్ 12న చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశారని జూన్ 9న మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుంటే టిడిపికి ఏం సంబంధమని ప్రశ్నించారు. నాగ మల్లేశ్వరరావు వైసిపి హయాంలో బెట్టింగుల కాస్తూ ఉండేవాడని 2012, 2022లో ఆయనపై రెండు కేసులు నమోదయ్యాయని తెలిపారు. జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదని గగ్గోలు పెడుతున్న వైసిపి నాయకులు గతంలో చంద్రబాబు ఆత్మకూరు వెళ్లకుండా 24 గంటల పాటు గుంటూరులో నిర్బంధించలేదా అని ప్రశ్నించారు. జగన్ ప్రవర్తన నచ్చక నలుగురు సత్తెనపల్లి మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు టిడిపిలో చేరినట్టు చెప్పారు.

పల్నాడులో జగన్ పర్యటన ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, అయినా జగనన్న రెంటపాళ్లలో బుధవారం పర్యటించడం ఖాయమని స్పష్టం చేశారు. నాగమల్లేశ్వరావును టిడిపి నేతలు, పోలీసులు వేధించడం వల్లే వాటిని తాళలేక ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. తమ పార్టీకి చెందిన వారు మతి చెందితే పరామర్శకు వస్తే తప్పేంటని ప్రశ్నించారు.

సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ

ప్రజాశక్తి - చేబ్రోలు : మండలంలోని వీరనాయకునిపాలెం గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ డి.వెంకటకృష్ణ మంగళవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నేరాల నిరోదానికి సిసి కామెరాల అవసరమని చెప్పారు. వాటి వల్ల ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో ప్రవేశ మార్గం వద్ద, ఊరి చివర సీసీ కామెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందుకు స్థానికులు సానుకూలంగా స్పందించారు.

బాలుడిపై లైంగిక దాడి ... ఆలస్యంగా వెలుగులోకి...

ప్రజాశక్తి- తాడేపల్లి

ఆదివారం మైనర్ బాలుడిపై మరో మైనర్ బాలుడు లైంగిక దాడి జరిపిన సంఘటన తాడేపల్లి పట్టణంలోని డోలాస్ నగర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలుడు నీరసంగా ఉండటాన్ని గమనించిన తల్లిదండ్రులు గట్టిగా నిలదీయడంతో ఈ దారుణం వెలుగు చూసింది. ఇప్పటికే అనేక సార్లు తనపై లైంగిక దాడి జరిగినట్టు తల్లిదండ్రుల ముందు బాధిత బాలుడు భోరుమని విలపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుని కోసం పోలీసులు వెతుకుతున్నారు.

క్వారీ గుంటలో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల తెల్ల క్వారీ సమీపంలోని కొండ క్వారీగుంటలో ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పేరేచర్ల ఎస్సీ హరిజన కాలనీకి చెందిన కట్టె పోగు నాగరాజు(30) ఆటో డ్రైవర్‌గా, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాలనీ సమీపంలో ఉన్న తెల్ల క్వారీ కాలనీ పరిసర ప్రాంతంలో ఉన్న కొండ క్వారీ వద్దకు బహిర్భూమికి వెళ్ళాడు. ప్రమాదవశాత్తు క్వారీలలో పడి మృతి చెందాడు. ఆ ప్రాంతంలో వానరాలు గుంపులు, గుంపులుగా ఎక్కువగా సంచరిస్తూ ఉంటాయి. వానరాలు దాడి చేయడంతో తప్పించుకునే ప్రయత్నంలో మృతి చెంది ఉండొచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక రెవెన్యూ పోలీసు అధికారులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం భార్య నిండు చూలాలు.

ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలని నిరసన

ప్రజాశక్తి - తాడికొండ

పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణాహోమాన్ని వెంటనే ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు కోరారు. మంగళవారం తాడికొండ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ బాంబు దాడులు చేసి అకారణంగా పసిపిల్లలను కూడా చంపుతున్నారని విమర్శించారు. ప్రపంచ దేశాలు హెచ్చరించినప్పటికీని ఇజ్రాయిల్ మొండి వైఖరి అవలంబిస్తోందన్నారు. వెంటనే ఇశ్రాయేలు మరణ కాండం విరమించుకోవాలని ఆయన హితువు పలికారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాణావత్ భద్రయ్య,జోజి శ్యాంసుందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

కుమారుడు కనిపించడం లేదని పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన ప్రత్తిపాడు మండలం లో చోటు చేసుకుంది.ఎస్ ఐ నాగేంద్ర తెలిపిన వివరాల ప్రకారం యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన దంపతులు గోరిశెట్టి వరకుమార్, వరలక్ష్మి ఎనిమిది నెలలుగా ప్రత్తిపాడు మండలంలోని పార్వతీ పురంలో బిర్యానీ హోటల్ పెట్టుకొని జీవిస్తున్నారు. వారికి ఒక కుమారుడు ప్రదీప్ ఉన్నారు. గుంటూరులో హారిక కాలేజీలో ఫిజియోథెరపీగా చేస్తున్నారు. రోజు ఇంటి వద్ద నుంచి కళాశాలకి వెళ్తుంటారు. కళాశాలకు 15రోజులు సెలవులు కారణంగా ఇంటి వద్దనే ఉంటున్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళాడు. ఇంత వరకు రాలేదు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోందని తల్లిదండ్రులు తెలిపారు. వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేంద్ర తెలిపారు.

చికిత్స నిమిత్తం బాలుడికి రూ.20 వేలు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన బాలుడి వైద్య ఖర్చులకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులు ఆర్థిక చేయూతనందించారు. ఎర్రబాలెం ఎస్టీ కాలనీకి చెందిన రెండేళ్ల భువనగిరి జగత్ కళ్యాణ్ అనే బాలుడికి ఐరన్ గేటు తగలడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గివింగ్ బ్యాక్ టూ సొసైటీ బాలుడి వైద్య ఖర్చులకు మంగళవారం రూ. 20 వేల ఆర్థిక సహాయం చేసింది. సదరు చెక్కును మంగళగిరి ఎమ్మార్వో కె దినేష్ రాఘవేంద్ర చేతుల మీదుగా తండ్రి భువనగిరి ప్రశాంత్‌కు అందజేశారు.

అనారోగ్యంతో విఆర్ఎ మృతి

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు గ్రామ సహాయకుడు విఆర్ఎ మంగళవారం వెంకయ్య మృతి చెందినట్లు తహశీల్దార్ కె శ్రీనివాస శర్మ తెలిపారు. ఆయన భార్య గతంలోనే మరణించారు. వీరికి 6గురు సంతానం. అనారోగ్య కారణంతో విధులు నిర్వర్తిస్తూ వెంకయ్య మరణించినట్లు తెలిపారు.

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P.: 19/2025.

Between:
Yakkati Baji Narayana ..Petitioner
V/s
Yakkati @ Gudapati Naga Teja Sri .... Respondant.

To,
Yakkati @Gudapati NagaTejasri
W/o Y. Baji Narayana age 30 years.
R/o Flat No. 202, Gammineda Rama Rao appartment, Chebrolu, (V) and(M), Guntur Dt. AP ...Respondant.

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీ పైపిటీషర్ విడాకులు కోరుచు పైనెంబరు పిటీషన్ దాఖలు చేయగా రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసు స్వీకరించకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ది:6-05-2025న Order 5 rule 20 CPC ప్రకారం పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయగలందులకు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున మీరు ది:09-07-2025 ఉదయం 10.30గంటలకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని మీవకీలు ద్వారాగాని హాజరు అయి. మీయొక్క ఆక్షేపణలు తెలియ జేయగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు పరోక్షముగ పైనెంబరు పిటీషన్ లో ఉత్తర్వులు జారీ చేయగలరని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదాతేది. 09-07-2025

వాది తరపు న్యాయవాది
ఎస్.కె.జడ్ బాషా,
ఎస్.కె.మన్సూర్,
అడ్వకేట్స్, బాపట్ల.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్థానిక మండలంలోని మేరికపూడి గ్రామ సమీపంలోని గుంటూరు కర్నూలు హైవేపై సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడి నరసరావుపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు నుంచి నరసరావుపేట వైపు సోమవారం రాత్రి రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ మీద ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. వీరిని గుర్తు తెలియని వాహనం ఢీకొనగా నారే పాలెం కోడూరు మండలం కృష్ణా జిల్లాకు చెందిన వరిసుదర్శన్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కృష్ణా జిల్లా మాచవరం గ్రామానికి చెందిన భీమిలి దుర్గాప్రసాద్ (25) రెండో వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. మూడవ వ్యక్తి నారే పాలెంకు చెందిన భవానీ క్రాంతి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఫిరంగిపురం ఎస్ఐ పి.సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. వాహనం కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

శలపాడు, శుద్ధపల్లి గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏడిఏ రామకోటిశ్వరి రైతులకు పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈ కెవైసి చేసుకోని రైతులు రైతు సేవా కేంద్రాల్లో పూర్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. ప్రియ దర్శిని, సర్పంచ్ మన్నెం శిరీష , పంచాయతీ కార్యదర్శి శ్రీలత మండల పార్టీ అధ్యక్షులు మైల రామ రాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షులుగా దాసరి కృష్ణ

ప్రజాశక్తి- తాడేపల్లి

తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులుగా ఉండవల్లికి చెందిన దాసరి కృష్ణ నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. తనను మండల అధ్యక్షులుగా నియమించినందుకు మంత్రి నారా లోకేష్‌కు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు కృష్ణకు అభినందనలు తెలిపారు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

M.V.O.P No.152/2024

యల్లూరు మైతిలి .... అర్జీదారు
-వర్సెస్-
రాయ వెంకటేశ్వరరావు డైడ్ బై యల్.ఆర్స్ మరియు వగైరా .... రెస్పాండెంట్లు

<u>రెండవ రెస్పాండెంటుకు నోటీసులు</u>

రాయ క్రిష్ణ చైతన్య తండ్రి లేటు రాయ వెంకటేశ్వరరావు,
ప్రస్తుత నివాసం.ఇంటి.నెం.2-7-21,
స్తంబాలగరువు మెయిన్ రోడ్డు, వట్టాభివురం,
గుంటూరు-522006, మొబైల్ నెం.7019981298.

పై నంబరు M.V.O.P. లో యల్లూరు మైతిలి 22-12-2023 వతేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయలకు అలాగే కుడికాలు మోకాలు పై భాగం వరకు తీసివేయుట వలన జరిగిన నష్టమునకు, నష్టపరిహారం రూ.1,05,92,000/-లు, ఇందుపైన యం.వి.ఓ.పి కోర్టులో దాఖలు చేసిన రోజు నుండి 18% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదారు అర్జీదాఖలు చేసినాది. ఇందులో 2వ రెస్పాండెంటుకు అయిన మీకు ఏమైన అక్షేవణలు వున్న యెడల 04-7-2025 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరువు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలువుకోవలెను. లేనియెడల నదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తేది : 04-07-2025

పి.వి.రమణరెడ్డి
వై. సుబ్బరాయుడు
అర్జీదారు వరం అడ్వకేట్లు
కర్నూలు.

గేదెల నిందితులకు రిమాండ్

పెదకూరపాడు

పెద్దకూరపాడులో సంచలన రేకెత్తించిన గేదెల నిందితులను మంగళ వారం కోర్టులో హాజరు పరిచినట్లు పెదకూరపాడు ఎస్సై గిరిబాబు తెలిపారు. నిందితుల నుండి 7 గేదలు రికవరీ చేసినట్లు తెలిపారు.రూ. 7 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పెదకూరపాడు గ్రామానికి చెందిన గుప్త గంగాధర్, షేక్ అబ్దుల్ గఫూర్, యర్రంశెట్టి భూపతి, తెలంగాణలోని ఖమ్మం జిల్లాకు చెందిన గుడిపూడి రంగాను కోర్టులో హాజరు పరిచారు. కోర్టురిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.



టిడిపిలో చేరిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

వైసిపిని వీడి టిడిపిలోకి నలుగురు కౌన్సిలర్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌కు వైసిపి నుండి ఎన్నికైన పలువురు కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. 17వ వార్డు కౌన్సిలర్ సెగ్గెం పద్మావతి, 18వ వార్డు కౌన్సిలర్ తోట వెంకట సుధారాణి, 21వ వార్డు కౌన్సిలర్ కాకుమాను రవి, 22వ వార్డు కౌన్సిలర్ శెట్టి ఆనంద్ మంగళవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో పసుపు కండవాలు కప్పుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్‌వలి, నాయకులు వై.రామస్వామి, డి.నాగేశ్వరరావు, ఎం.రామచంద్రరావు, పి.వెంకటకోటయ్య పాల్గొన్నారు.

24 మంది వెళ్లగా వచ్చింది ఒక్కరే..

ప్రజాశక్తి - రెంటచింతల

కౌన్సెలింగ్‌లో భాగంగా రెంటచింతల మండలంలో పనిచేస్తున్న 30 మంది టీచర్లు బదిలీపై వెళ్లినట్లు ఎంఇఒ-2 శివనాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఆరుగురు టీచర్లు మండలంలో అంతర్గతంగా బదిలీ కాగా మరో 24 మంది ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లగా ఒకే ఒక్క టీచరు బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు.

విఆర్‌కు మాచర్ల రూరల్ ఎస్ఐ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల రూరల్ ఎస్ఐ వి.పి.నరసింహులును జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు విఆర్‌కు బదిలీ చేశారు. ఇటీవల మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఓ కారు ప్రమాదం కేసులో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పాలసీ కోసం మాచర్ల రూరల్ ఎస్ఐకు ఫోన్ చేశారు. ఆ విషయంలో ఎస్ఐ స్పందన సరిగా లేదంటూ మాణిక్య వరప్రసాదరావు పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ విచారణ చేయించగా ఆరోపణలు నిర్ధారణ కావడంతో విఆర్‌కు బదిలీ చేశారు.

ఎస్‌బిఐ ఆవరణలో నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మాచర్ల

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని పట్టణంలోని రామాటాకీస్ వద్ద ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి ఆవరణలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తామని బ్యాంకు మేనేజర్ ఎం.సతీష్ కుమార్ మంగళవారం తెలిపారు. జులై 1కి ఎస్‌బిఐ ఏర్పడి 70 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో 70 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించేందుకు తమ బ్యాంక్ నిర్ణయించిందని తెలిపారు. స్థానిక తమ బ్యాంక్ ఖాతాదారులు, వ్యాపారులు, సామాజిక అవగాహన ఉన్న వారు, రక్తదానం పట్ల ఆసక్తి ఉన్నవారు రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తాన్ని దానం చేయాలని కోరారు.

ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

- పంటలకు మద్దతు ధర కల్పించలేని చేతగాని తనం వల్లే ఇద్దరు రైతుల ఆత్మహత్య
- అన్ని విధాలా విఫలమై రెడ్‌బుక్‌పైనే కూటమి ప్రభుత్వం దృష్టి
- మృతులకు మాజీ మంత్రి విడదల రజిని నివాళి - కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-చిలకలూరిపేట



చిలకలూరిపేట ప్రభుత్వాస్పత్రి వద్ద మృతుల కుటుంబాలతో విడదల రజిని

మండల కేంద్రమైన నాదెండ్లకు చెందిన నాస్యం ఆదినారాయణ (45), మండలంలోని తూబాడు గ్రామానికి చెందిన చిరుబోయిన గోపాలరావు (43) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేటలోని ప్రభుత్వాస్పత్రికి మంగళవారం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భౌతికకాయాలను మాజీ మంత్రి విడదల రజిని సందర్శించి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఒకేరోజు ఇద్దరు రైతులు తమ పొలాల్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర బాధాకరమన్నారు. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని చెప్పారు. పంటలకు మద్దతు ధరలు కల్పించకపోవడం, కొనుగోలు చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని, ఇది ప్రభుత్వ చేతగానితనమని అన్నారు. ఏ పంటకూ మద్దతు ధరలు కల్పించని ప్రభుత్వం నిర్వాకం వల్లే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మిర్చి మద్దతు ధర కోసం గుంటూరు మిర్చియార్డుకు మాజీ సిఎం జగన్ వెళ్లి డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, పొగాకు ధర కోసం పొదిలి వెళ్లగా కంటి తుడుపు చర్యగా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు యార్డుల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పినా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం అన్నివిధాలా విఫలమైందని, రెడ్‌బుక్‌పైనే దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, సిఎం నియోజక వర్గంలోనే ఓ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారని అన్నారు.

ఆత్మహత్యలు పరిష్కారం కాదు

ఇదిలా ఉండగా మృతులకు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు వారం రోజుల్లో చంద్రన్న బీమా ఆర్థిక సాయం అందించాలని అధికారుల్ని ఆదేశించినట్లు చెప్పారు. ప్రభుత్వం తరుపున మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందేలా చూస్తామన్నారు. రైతులెవరూ ఆత్మహత్యలకు పాల్పడొద్దని కోరారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. కొండంత కష్టం వచ్చినా గుండె ధైర్యంతో ఎదుర్కోవడం రైతులకు తెలిసిందేనని, నిత్యం ఎన్నో సమస్యలు, సవాళ్లను అధిగమిస్తూనే దేశానికి, రాష్ట్రానికి సహాయ పడుతున్నారని, అది రైతుల గొప్పతనమని అన్నారు. ఇలాంటి రైతులు తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడొద్దని, కుటుంబాలను రోడ్డున పడేయొద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి.సత్యనారాయణ, జె.మదన్ మోహన్, కె.సాయిబాబు, వి.బసవయ్య, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ఎన్.వెంకయ్య, శరత్, ఎం.నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఈ చావులకు ఎవరు బాధ్యత వహిస్తారు?

డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు

నల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని, నాదెండ్ల మండలంలో ఇద్దరి ఆత్మహత్య ఇందుకు నిదర్శనమని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. గతంలోనూ ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని, ఈ చావులకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కంపెనీలతో పొగాకును కొనుగోలు చేయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా ఈ విషయంపై సిఎం శ్రద్ధ వహించాలని కోరారు. క్వింటాళ్ రూ.12-16 వేలకు కొనాలని కోరారు. కొనుగోళ్లను ఈనెల ఐదు మంత్రి ప్రారంభిస్తారని ఒకసారి, 10న ప్రారంభిస్తారని ఇంకోసారి, 17న ప్రారంభిస్తారని మరోసారి ప్రకటిస్తున్నారని, అయినా ప్రారంభించకుండా వాయిదాలు వేస్తున్నారేగాని చెప్పినదాని ప్రకారం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించలేదని విమర్శించారు. ప్రభుత్వం కొనక, కంపెనీలు కొనక చివరికి రైతులు అప్పులపాలై కుటుంబాలు గడవక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించిన ఆయన ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం కళ్లు తెరవాలి : కౌలురైతు సంఘం

ప్రజాశక్తి - నాదెండ్ల

ఈ ఆత్మహత్యలతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని, పంటలకు మద్దతు ధరలు కల్పించి కొనుగోలు చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ కోరారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. మద్దతు ధరకు పొగాకు కొనుగోలుకు సత్వరం ఉపక్రమించాలని డిమాండ్ చేశారు.


తాగునీటి సమస్యపై ఐద్వా ఆధ్వర్యంలో వినతి

ప్రజాశక్తి - క్రోసూరు



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు, ఐద్వా నాయకులు

మండల కేంద్రమైన క్రోసూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు కోరారు. ఈ మేరకు స్థానికులతో కలిసి ఎంపిడిఒ, పంచాయతీ అధికారులకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఐద్వా మండల కార్యదర్శి వి.అనూష మాట్లాడుతూ 8వ వార్డులో కొత్తూరు ప్రాంతంలో 300 బోర్లున్నా ఎక్కువ భాగం ఎండిపోయాయని, ఈ ప్రాంతంలో ఒక్క పంచాయతీ పంపుకూడా లేదని తెలిపారు. రోజువారీ అవసరాలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నాలుగైదు రోజులకోసారి పంచాయతీ ఒక ట్యాంకర్‌ను పంపిస్తే తాగునీటి అవసరాలు ఎలా తీరతాయని ప్రశ్నించారు. చెరువను ఖాళీ చేసిన ప్రతి సందర్భంలోనూ కొండ కింద ప్రాంత ప్రజలు, కొత్తూరు, ఇతర ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని ప్రత్యామ్నాయం ఏమీ ఆలోచించడం లేదని, ఈ దుస్థితి ఇకనైనా మారాలని కోరారు.



ఉచితంగా ఇంటర్ విద్య

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రభుత్వ విద్యా సంస్థల్లో పిల్లల్ని చేర్పించాలని కోరుతూ మండల కేంద్రమైన యడ్లపాడులో ఉపాధ్యాయులు, అధ్యాపకులు మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 'మన యడ్లపాడు - మన జూనియర్ కాలేజీ, హైస్కూల్' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం జి.విజయభారతి మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణులైన బాలికలకు యడ్లపాడు జెడ్‌పి పాఠశాలలోనే జూనియర్ కాలేజీ ఏర్పాటు ద్వారా ఇంటర్ ఎంపీసి, బైసిసిని ఇంగ్లీషు మీడియంలో బోధిస్తున్నట్లు తెలిపారు. గతేడాది ఇంటర్ చదివిన వారు 80 శాతానికిపైగా ఫలితాలు సాధించారని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా అందిస్తున్న విద్యను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన ఉచిత విద్యతో పాటు, ఉచిత బస్సు పాసు, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందిస్తామని, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని తెలిపారు. ఇంటర్ అడ్మిషన్ల కోసం లెక్చరర్ డి.సుధీర్ : 9989803686 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. 6-10 తరగతులకు సైతం ఇంగ్లీషు మీడియంలో విద్యనందిస్తున్నామని, గతేడాది పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలతో కలిసి నూరుశాతం ఉత్తీర్ణ సాధించామని చెప్పారు. 3 జతల ఉచిత యూనిఫాంతో పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని వివరించారు.

జగన్ పర్యటనకు వైసిపి శ్రేణులు తరలిరావాలి : మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామానికి వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం రానున్నారని, పల్నాడు జిల్లా నుండి వైసిపి శ్రేణులు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. నరసరావుపేట సమీపంలో లింగంగుంట్లలోని వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం వైసిపి శ్రేణుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన కాలంలోని వైఫల్యాలపై వైసిపి ముద్రించిన 'జగనన్న అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - వినుకొండ

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మరిచి వెన్నుపోటు పొడిచిందని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో 'వెన్నుపోటు' పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ నూతన పింఛన్లు ఇవ్వలేదని, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500, నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన హామీల విషయంలో మోసం చేయలేదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శిలాఫలకాలపై పేర్లు తొలగించడం, ధ్వంసం చేయటం, బ్యానర్లు కట్టకుండా అధికారులతో తొలగించడం, ప్రశ్నించిన వైసిపి కార్యకర్తలపై దాడులు, తప్పుడు కేసులు వంటి దుర్మార్గ చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. తల్లికివందనం పథకం నూరు శాతం అమలు కాలేదన్నారు. కూటమి ఏడాది పాలనలోనే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వినుకొండ మండలం దొండపాడు గ్రామంలో అధికార పార్టీ నాయకులు మట్టిని అక్రమంగా తవ్వి కొండలను పిండి చేస్తున్నారని ఆరోపించారు. బొల్లాపల్లి మండలం పలుకూరు గ్రామంలో టిడిపివారు వైసిపి వారిపై దాడి చేసి ఊరి నుండి తరిమివేసిందని, వ్యవసాయ పనులు సీజన్ మొదలైంద నేపథ్యంలో వైసిపి వారికి పోలీసులు రక్షణ కల్పించి వ్యవసాయం చేసుకునే వీలు కల్పించాలని కోరారు.



ప్రజాశక్తి
గుంటూరు
5
బుధవారం18 జూన్ 2025

ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులకు వామపక్షాల నిరసన


మంగళగిరిలో


పెదకాకానిలో


ఉండవల్లిలో


తాడేపల్లిలో


ప్రాతూరులో

ప్రజాశక్తి మంగళగిరి : గాజా, పాలస్తీనా పై అమెరికా మద్దతు ఇజ్రాయిల్ బాంబు దాడులు చేయడానికి నిరసిస్తూ మంగళవారం మంగళగిరిలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఇజ్రాయిల్ అమెరికా అండతో గాజా, పాలస్తీనా పై బాంబు దాడులు చేసి పసిపిల్లలను కూడా చంపుతున్నారని విమర్శించారు. ప్రపంచంలో జరిగే ప్రతి యుద్ధానికి అమెరికా సామ్రాజ్యవాదులు అండ ఉంటుందని విమర్శించారు. వెంటనే బాంబుదాడులను నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై కమలాకర్, ఎం బాలాజీ, సిపిఎం పట్టణ నాయకులు ఎం చలపతిరావు, టి శ్రీరాములు, ఎస్ గణేష్, ఎం చంద్ర, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్, సిపిఐ నాయకులు పి నాగేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, బి మోహన్ రావు, బి శ్రీనివాసరావు, జి దుర్గారావు, వి నాగేశ్వరరావు, జి పట్టాభి, సిపిఐ ఎంఎల్ నాయకులు కే కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : పాలస్తీనా ఇరాన్ లపై అమెరికా పోద్బలంతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా సిపిఎం సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన పెదకాకాని ప్రధాన కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఆరు నెలల్లో పాలస్తీనా పై చేసిన దాడుల్లో 52,000 మంది పౌరులు మృతి చెందారన్నారు. అమెరికా అండ చూసుకొని నేడు ఇరాన్ పై కూడా దాడులకు తెగబడటం అంటే హేయమైన చర్య అన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానాలు యుద్ధాలన వ్యతిరేకరిస్తున్న హాస్పిటల్స్, విద్యాసంస్థలు, ప్రార్థనా మందిరాలు, జనసంచార ప్రదేశాలలో దాడులు చేయడమంటే ఇంతకన్నా దుర్మార్గం ఇంకోటి ఉండదు అన్నారు. ఇరాన్ లోని పెట్రోల్ ఉత్పత్తులపై దాడులు చేసి కృత్రిమ పెట్రోల్ కొరతను సృష్టించి ప్రపంచాన్ని ఇబ్బందులు పెట్టే పరిస్థితులు కల్పిస్తుందన్నారు. ఏ రెండు పోరుగు దేశాలు సంతోషంగా ఉండటం అమెరికాకు ఇష్టం లేదన్నారు. వారిలో ఒకరిపై ఒకరికి అభద్రత భావం కలుగ చేసి ఆయుధాలు అమ్ముకునే వ్యాపారం చేస్తారన్నారు. భారత ప్రభుత్వం కలుగజేసుకొని యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అమెరికా ఉక్రెయిన్, ఇజ్రాయిల్ లను రెచ్చగొట్టి రష్యా, పాలస్తీనా,ఇరాన్లపై దాడులు చేయిస్తుందని అమెరికా సామ్రాజ్యవాద పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుక్కల రాఘవయ్య, ఉల్లంగుల శివయ్య, కె.సత్యనారాయణ, ఎస్.నీలాంబరం.సిపిఐ నాయకులు మహిళా సమైక్య గుంటూరు జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని అగస్టీన్, గ్రామ కార్యదర్శి డేవిడ్ రాజ్, దర్శి లింగారావు, గోపి సుబ్బారావు, ఆర్ శ్రీనివాసరావు, దుర్గ, సిహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు : పాలస్తీనా పై సామ్రాజ్యవాదుల సాయంతో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని సి.పి.ఎం.పార్టీ పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు. మంగళవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో సి.పి.ఎం.పార్టీ ఆధ్వర్యంలో పాలస్తీనా కు సంఘీభావం తెలి యజేస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో నాయకులు జంపని రామారావు, ముద్దన వెంక టేశ్వర్లు, కన్నెగంటి చంద్రావు, షేక్ షమి,నల్లమోతు రాజేంద్ర,బాలాజీ,క్రిష్ణ, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం ను వెంటనే ఆపాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతల భాస్కరరావు కోరారు. మంగళవారం తాడికొండ బస్సు స్టాండ్ వద్ద ఈ మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాణావత్ భద్రయ్య,జోజి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : తన ఆయుధ వ్యాపారం కొనసాగించటానికి అమెరికా పన్నిన వలలో పడి యుద్ధాలు కొనసాగించవద్దని సిపిఎం, సిపిఐ నాయకులు ఇజ్రాయిల్ తదితర దేశాలను కోరారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తూ వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్ వద్ద శాంతి కోసం నిరసన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచ శాంతి కోసం నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివ శంకరరావు, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ ఇజ్రాయెల్ అంతర్జాతీయ జలాల్లో "ఫ్రీడమ్ ఫ్లోటిల్లా" మానవతా సహాయక నౌకపై దాడిని ఖండిస్తూ, వాలంటీర్లను వెంటనే విడుదల చేయాలని, గాజాకు ఆహార, ఔషధ సహాయం నిర్బంధం లేకుండా అందించాల్సిన అవసరం ఉందని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి,వేముల దుర్గారావు, దొంతిరెడ్డి భాస్కరరెడ్డి, యనమాల బర్నబాసు, కట్టా మేరి,నిరుడు దుర్గారావు,భీమవర ప దశరథ రామిరెడ్డి. ఎండీ. బాబ్జి గంజి శ్రీనివాసరావు, పలగాని లక్షణ రావు, ఏ జగన్,బొబ్బిలి రామారావు,లింగిశెట్టి సత్యం షేక్ బాషా, కె మేరీ పాల్గొన్నారు.

పాలస్తీనా, ఇరాన్ ప్రజలపై అమెరికా అండతో దుర్మార్గమైన దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దుశ్చర్యలను ప్రజలందరూ ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి కోరారు. ఉండవల్లిలో నిరసన కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు టీ బక్కిరెడ్డి, ఈమని రామారావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఆర్వి రాఘవయ్య కాపారపు రామకృష్ణ, ఉండవల్లి పార్థసారథి, పి గాంధీ, హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : అమెరికా ప్రోద్భలంతో ఇటీవల కాలంలో ఇజ్రాయిల్ అతి దుర్మార్గంగా గాజా, పాలస్తీనా, ఇరాన్ దేశాలపై బాంబు దాడులను చేస్తుంది. ఈ బాంబు దాడులకు వ్యతిరేకంగా, ప్రపంచ శాంతి కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన మంగళవారం ఉదయం సిపిఎం సిపిఐ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులను మానవతావాదులు అందరూ ఖండిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, సిపిఐ మంగళగిరి ఏరియా సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య తుడిమెళ్ళ వెంకటయ్య, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి రంగారావు, డోకిపర్తి రాజేంద్ర బాబు, నాగ పోగు విజయరాజు, గుంపిన వెంకటేశ్వరరావు, షేక్ గన్, నల్లపు లెనిన్, గుండె మెడ జయరావ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : స్థానిక సొలస బస్టాండ్ వద్ద సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ, ఇజ్రాయిల్ దాడులకు గురైన పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి, జి వెంకటేశ్వరరావు, బోయలపల్లి అబ్రహం, సిఐటియు నాయకులు సిహెచ్ రామారావ్, అనొక్, ఓర్స్ బాలయ్య, సునీత సమ్యుల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


ఫిరంగిపురంలో


పెదనందిపాడులో


తాడికొండలో

సందీప్ మృతిపై ఎన్నో అనుమానాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్


ఎం సందీప్ మృతదేహం

ప్రజాశక్తి ఉద్యోగి మల్లవరపు రామారావు కుమారుడు సందీప్ మృతిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దళిత సామాజిక వర్గానికి చెందిన సందీప్... ఎన్టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు సాయినగర్లోని స్వగృహ ంలోనే సోమవారం అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఆయన మృతిపై తండ్రి రామారావు, కుటుంబ సభ్యులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తండ్రి రామారావు కథనం ప్రకారం... కుమారుడు మరణించినట్లు సమాచారం రావడంతో తండ్రి రామారావు, ఇతర కుటుంబ సభ్యులు రామవరప్పాడు వెళ్లారు. సందీప్ మామ ఫోన్ చేసి ఈ విషయం చెప్పాడు. దీంతో వారు ఇంట్లోకి వెళ్లే సరికి సందీప్ మృతదేహం వంట గదిలో పడి ఉంది. ఉరివేసుకున్నట్లు భార్య లావణ్య, ఆమె తల్లిదండ్రులు చెబుతున్నా సంఘటనా స్థలంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పోలీసులుగానీ, చుట్టుపక్కల వారుగానీ ఎవరూ రాకుండానే ఉరి తాడును చాకుతో కోసి మృతదేహాన్ని కిందకు దించి ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే చేతులు, కాళ్లు, తల వెనుక భాగంపై గాయాలు ఉండడం, ఈ సంఘటన గురించి లావణ్య, ఆమె తల్లిదండ్రులు చుట్టుపక్కల ఎవరికీ తెలియనీయకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చుట్టుపక్కల వారిని పిలిచి లేక వారైనా కనీసం ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేయకపోవడం, సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం, సందీప్ తండ్రి, ఇతర కుటుంబ సభ్యులకు చాలా ఆలస్యంగా మృతి విషయాన్ని తెలియజేయడం పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తన కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, ఉన్నత సామాజిక వర్గానికి చెందిన లావణ్య, ఆమె కుటుంబ సభ్యులు ఉద్దేశపూర్వకంగానే హత్య చేసి ఉంటారని సందీప్ తండ్రి రామారావు చెబుతున్నారు. తన కుమారుడికి లావణ్యతో అసలు వివాహమే జరగలేదని, గతంలోనే ఆమెకు మరో వ్యక్తితో వివాహమైందని, వారికి కుమార్తె కూడా ఉందని, ఆ వ్యక్తికి విడాకులు కూడా ఇవ్వకుండానే దళిత సామాజిక వర్గానికి చెందిన తన కుమారుడిని లోబరుచుకుని మాయచేసి హత్య చేసిందని రామారావు చెబుతున్నారు. సందీప్ మృతిపై పలువురు దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జిజిహెచ్‌లో పోస్టుమార్టం

సందీప్ మృతదేహానికి మంగళవారం విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ విభాగంలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మతదేహాన్ని తండ్రి రామారావు, ఇతర కుటుంబ సభ్యులకు అప్పగించారు. సందీప్ అంత్యక్రియలకు తాము కూడా హాజరవుతామని లావణ్య, కుటుంబ సభ్యులు అనడంతో సందీప్ తండ్రి రామారావు, ఇతర కుటుంబ సభ్యులు నిరాకరించారు. పోలీసులు జోక్యం చేసుకుని మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో సందీప్ తండ్రి, ఇతర కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా వెళ్లవద్దని సూచించారు. పోస్టుమార్టం అనంతరం సందీప్ మృతదేహాన్ని ఆయన స్వగ్రామం గుంటూరు జిల్లా కురగల్లుకు తరలించారు. సాయంత్రం అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, జనరల్ మేనేజర్లు ఓలేటి శ్రీనివాసరావు, వై.తిరుపాల్‌రెడ్డి, జి.శివరామ కృష్ణ, కె.హరికిషోర్, కె.లక్ష్మయ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల విచారణ

సందీప్ మృతిపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. అనుమానాస్పదంగా మృతిగా భావించి బిఎన్ఎస్ సెక్షన్ 194 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడి తండ్రి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని విచారిస్తున్నారు. లావణ్యను ప్రశ్నిస్తున్నారు. కనీసం చుట్టు పక్కల వారికి కూడా సమాచారం ఇవ్వకుండా లావణ్య, ఆమె కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఎందుకు కిందకు దించారనే కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు. మొదటి భర్త నుండి లావణ్య ఎందుకు విడాకులు తీసుకోలేదనే విషయాన్ని కూడా ఆరా తీస్తున్నారు. సందీప్ సరిగా ఉద్యోగం చేయడంలేదని, అప్పులు ఉన్నాయని, అప్పుల వారు రోజూ వచ్చి అడుగుతున్నారని, అప్పులు కట్టలేక ఇలా చేసుకున్నాడని లావణ్య చెబుతోంది. పోలీసుల విచారణ కొనసాగుతోంది.

పంటలకు బీమా చేయించుకోవాలి

ఏవో అమీర్ రెడ్డి

ప్రజాశక్తి - దుర్గి

మండలంలోనిపత్తి పంటకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని దుర్గి మండల వ్యవసాయ అధికారి అమీర్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం పొలం పిలుస్తుంది. కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోలేపల్లి తేరాల గ్రామాలను ఈవో సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పత్తి పంటకు రూ. 1900లు చొప్పున ఇన్సూరెన్స్ చేయించుకుంటే ఎకరాకు రూ. 38 వేలు వస్తుందని ఆయన తెలిపారు. ఇన్సూరెన్స్ చేసుకొని ఉంటే పంట బీమా పొంది ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కో వచ్చునని ధైర్యం చెప్పారు. మొక్క జొన్న, పొగాకు వేసే రైతులు ఆ కంపెనీ నుండి బాండులను కచ్చితంగా తీసుకోవాలని, లేక పోతే పంట బీమా వర్తించదని రైతులకు సూచించారు. కార్య క్రమంలో పోలేపల్లి తేరాల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పంట కాలం పూర్తియ్యే వరకు బిల్లులు జాగ్రత్త

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మండల పరిధిలోని కంభంపాడు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాచర్ల మండల వ్యవసాయ అధికారి పాపకుమారి పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ మెట్ట పంటలు వేసే ముందు పచ్చి రొట్ట పైరును వేసుకోవాలని సూచించారు. అధీకృత డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తన బిల్లు అడిగి తీసుకోవాలని, పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లును భద్రపరుచుకోవాలని తెలిపారు. రైతులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి డి కష్ణయ్య కోరారు. మంగళవారం మండలంలోని గారపాడు, హుస్సేనగరం గ్రామంలో పొలం బాట కార్య క్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు తీసుకోవాలి ఆ బిల్లులో తేదీ, లాట్ నెంబరు, తూకము, ధర నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. పంట పూర్తయ్యే వరకు రసీదు, విత్తన ఖాళీ ప్యాకెట్లు భద్రపరచుకోవాలని కోరారు. గ్రామాలలో రసీదులు లేకుండా అమ్మే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరా దన్నారు. అటువంటి వారు కనిపిస్తే వ్యవసాయ శాఖకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో భూసారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పచ్చిరొట్ట ర్లు సాగు చేయడం వలన భూసారం పెరిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి.సుబ్బారెడ్డి రైతులకు సూచించారు. సత్తెనపల్లి మండలం పెదమక్కెన గర్నెపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి, మిరప, వరి పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట పైరులు అయిన జనుము, జీలుగ, పిల్లిపేసర పంటలు సాగు చేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నుకోవాలని సూచించారు. కౌలు రైతులు అందరూ మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ద్వారా భూ యజమానులు అంగీకారంతో పంట సాగు హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు అధీకృత డీలర్లు వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని. కార్యక్రమంలో సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ శ్రీ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండ్రముట్ల, బోడెపూడివారిపాలెం గ్రామాలలోని రైతులకు ఏవో ఆర్ రామారావు రైతు సేవా కేంద్రంలో మంగళవారం అవగాహన కల్పించారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో 50 శాతం రాయితీతో అందించే పచ్చిరొట్ట విత్తనాల ప్రయోజనాలను వివరించారు.అన్నదాత సుఖీభవ పథకం,పిఎం కిసాన్, కౌలు రైతు కార్డులు,ఈ క్రాప్ లో పంట నమోదు ల గురించి తెలియజేశారు. ఆయనతోపాటు ఏఈఓ లు మల్లికార్జునరావు, సునీత, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీవిద్య పాల్గొన్నారు.

అతిసార నివారణపై అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి - క్రోసూరు

అతిసార నివారపై అవగాహన కార్యక్రమాలు ఈ నెల 16 నుండి జూలై 31 వరకు నిర్వహించాలని 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' పోస్టర్లను వైద్య అధికారులు సిరి చందన, రాంబాబు నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ విడుదల చేశారు. పల్నాడు జిల్లా కోసూరు మండలం క్రోసూరు పిహెచ్‌సిలోని సమావేశహాలులో మంగళవారం 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' పై ముద్రించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. డాక్టర్ సిరి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో కలుషిత నీటి కారణంగా అతిసార వ్యాధి ప్రబలే అవకాశం ఉందని, దీని కారణంగా మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఆయిదేళ్ల లోపు పిల్లలందరికీ రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. శిఖాశాంసన్ మాట్లాడుతూ అతిసారకు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు తీసుకోవడంతో పాటు, అతిసార సోకితే తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జానీ భాష మేల్ స్టాఫ్ నర్స్ వీరయ్య ఫార్మసిస్ట్ ఫాతిమా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాల్లో అతిసార వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ పి.రమాదేవి అన్నారు.పిహెచ్‌సి కేంద్రంలో మంగళవారం జరిగిన అతిసార వ్యాధి అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్ని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు అతిసార వ్యాధి వస్తే వెంటనే గ్రామంలోని సిహెచ్‌ఓకు ఎఎన్ఎమ్,ఆశా వర్కర్‌కు తెలియ జేయాలన్నారు. పిల్లలకు వాంతులు,విరేచనాల లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు పీటర్ డామియెన్, జోస్ఫిన్ రాణి,స్టాఫ్ నర్సులు రాధ, కామాక్షి, ఎఎన్ఎమ్ జ్యోతి,ఆశా వర్కర్లు పద్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శేషారావును ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాష్ట్ర అభ్యుదయ రైతు అవార్డు గ్రహీత డి.శేషారావును ప్రకతి వ్యవసాయంలో ఆదర్శంగా తీసుకోవాలని పల్నాడు జిల్లా డిపిఎం అమలకుమారి కోరారు. మంగళవారం శేషారావు పొలంలో పీఎండిఎస్ 30 రకాల వేసిన పైరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 రకాల విత్తనాలు చల్లి 45 రోజుల తర్వాత భూమిలో కలయదున్నడం ద్వారా భూమికి భూసారం పెరుగుతుం దన్నారు. తద్వారా కర్బన్ శాతం పెరుగుతుందన్నారు. నేల ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. పొడి వాతావరణంలో అయినా పైరు పచ్చగా ఉంటుందన్నారు. పైరుకుకు నష్టం రాదన్నారు. తీగజాతి పైరు, గింజ జాతి పైరు చెట్టు జాతి పైరు వేసుకోవాలని ఆమె వివరించారు. సిబ్బంది అమూల్య, ఉదయలక్ష్మి, మహబూబ్బి, జ్యోత్స్న పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభాస్యం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం 88 తాళ్లూరు సెక్టార్ పరిధిలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం, స్కూల్ రెడీనెస్ మేళా జరిగింది. ఈ సందర్భంగా మూడేళ్ల పిల్లలకు అక్షభ్యాసాలు చేసి అయిదేళ్ల పిల్లలకు సర్టిఫికెట్ అందజేశారు. కొత్త పిల్లలను చేర్చుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్, మహి బున్నీసా సయ్యద్ మాట్లాడుతూ సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తారని తెలియ జేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గరికపాడు సర్పంచ్ అంకమ్మ, యూత్ లీడర్స్, అంగన్వాడి సూపర్ వైజర్ , మహిబున్నీసా సయ్యద్, అంగన్వాడి కార్యకర్తలు, మదర్స్, పిల్లలు పాల్గొన్నారు.

వార్షిక ప్రణాళికను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల సమైక్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి మండల సమైక్య అధ్యక్షులు ఆర్.నాగలక్ష్మి అధ్యక్షత వహించగా ఎంపిడిఒ హేమలత మాట్లాడుతూ మండలంలో 1342 గ్రూపులకు గాను 846 గ్రూపులకు 86 శాతం వార్షిక ప్రణాళికను పూర్తి చేశామని, మిగిలిన 387 గ్రూపులను ఈ వారం రోజుల్లో పూర్తిచేయాలని వివోఏలను, సిసిలను ఆదేశించారు. ప్రతి ఇంటికీ ప్రధానమంత్రి సూర్యఘర్ ఉపయోగించాలని, కిచెన్ గార్డెన్ ఉండాలని, ఇందుకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. స్త్రీనిధి, ఉన్నతి సిఐఎఫ్ రికవరీ నూరుశాతం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎపిఎం రవీంద్ర కుమార్, గ్రామ సమైక్య ప్రతినిధులు, విఒఎలు, సిసిలు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

మీరు చేసే రక్తదానం ఆపదలో ఉన్న వారి నిండు ప్రాణా న్ని నిలబెడుతుందని పల్నాడు జిల్లా ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆప్ ఇండియా ఎస్‌బీఐ 70వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రవికుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఎస్‌బీఐ బ్యాంకు 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యం లో ప్రతి బ్రాంచ్‌లో ఉచిత రక్త దాన శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. పిడుగురాళ్ళ బ్రాంచ్ ఛీఫ్ మేనే జర్ దేవేంద్రనాద్ ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో నర్సరావుపేట బ్రాంచ్‌ఛీఫ్ మేనేజర్ బాలాజీ, సిబ్బంది గురవమ్మ, విక్రమ్, సురేష్, అన్వేష్, విలియంరాజ్, కిషన్ రావు నాయక్, వెంకట్రావ్ పాల్గొన్నారు.

డయేరియాపై సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ టివి. కష్ణకుమారి ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని ఆరోగ్యశాఖ అధికారులు అందరు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మండల విద్యాశాఖ అధికారి, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల సమావేశం జరిగింది. జూన్ 15 - జూలై 31 వరకు నిర్వహించాల్సిన ప్రణాళికలను ఏ విధంగా అమలు చేయాలన్న విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి కోటప్పకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మమత ప్రియ, పమిడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జోయల్ ప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారులు కాశీ విశ్వనాథం, రాజు, ఈవోపీఆర్డి టీ. అయ్యప్ప రెడ్డి హాజరయ్యారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి

ప్రజాశక్తి - వెల్దుర్తి

ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధి లోని 33 మంది లబ్ధిదారులకు రూ. 24.37 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి పం పిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ అనారోగ్యంతో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సీఎంఆర్‌ఎఫ్ నగదు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మునికన్నప్ప, కుటుంబ సభ్యులను శిక్షించాలి

ప్రజాశక్తి - క్రోసూరు

మునికన్నప్ప కుటుంబ సభ్యులైన భార్య, కొడుకు, కోడలను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బల్ చైర్మన్ గార్లపాటి దాస్ డిమాండ్ చేసినారు. దాసు మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని నారాయణపురానికి చెందిన మునికన్నప్ప దగ్గర తిమ్మరాయప్ప మూడేళ్ల కింద రూ.80 వేలు వడ్డీకి అప్పుగా తీసుకుని తీర్చలేక ఎక్కడికో వెళ్లిపోయినాడు. అతని భార్య మంగళవారం శిరీష తన కుమారుని స్కూలుకు వెళ్లిన విషం తెలుసుకున్న మునికన్నప్ప, భార్య, కొడుకు, కోడలు స్కూల్ వద్దకు వెళ్లి బాకీ తీర్చాలంటూ శిరీషను లాక్కెళ్ళి తాడుతో చెట్టుకు కట్టేసి కొట్టడం స్త్రీలను అవమానించడమేనని అన్నారు. మహిళల మీద ఇలాంటి దాడులు జరగటం బాధాకరం అమానవీయ ఘటనలు పునరావృతం నిందితులను కఠినంగా శిక్షించా లనీ, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

'తల్లికి వందనం' విజయవంతం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్‌లో తల్లికి వందనం కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం కార్యక్రమన్ని మున్సిపల్ చైర్మన్ రఫాని, 10వవార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ లబ్ధి చేకూరుతోందన్నారు. నియోజకవర్గంలో 9,600 మందికి పైగా ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని, సుమారు 12 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'తల్లికి వందనం'తో తల్లులు సంతోషం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తల్లికి వందనం పథకం అమలుతో తల్లులంతా సంతోషంగా ఉన్నారని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారని తెలిపారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి, కో కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తుంది. ఒక వైపు అభివద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అన్నారు.

పెదకూరపాడులో

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తమ ఖాతాల్లో నగదు పడడంతో ప్రతి తల్లి సంతోషంగా ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం పై బులుగు పార్టీ విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు.ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 15000 రూపాయలు ఇస్తుంటే ఇచ్చిన మాట తప్పి ఒక్కరికి మాత్రమే అమ్మఒడి ఇచ్చిన వైసిపి దీనిపై దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

ఫ్లెక్సీలు, కార్నర్ పాయింట్స్ ఫ్లెక్సీలను తొలగించండి : లోక్‌సత్తా

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో నరసరావుపేట సెంటర్, కళ్యాణి సెంటర్ లలో ఉన్న పోలీస్ అవుట్ పోస్టు చుట్టూ, జాతీయ రహదారితో సహా వివిధ ప్రధాన కూడళ్లల్లో, కార్నర్ పాయింట్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సంబంధిత అధికారులు తొలగించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెం బర్ మాదాసు భాను ప్రసాద్ మంగళ వారం కోరారు. ఇటీవల పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన ముక్కు పచ్చలారని 9 సంవత్సరాల చిన్నారి వెంకటశతి రోడ్డు దాటే క్రమంలో ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ఇటీవల జరిగిన వి మానం ప్రమాదంలో 270 మందికి పైగా చని పోవడం, కొద్ది రోజులకే హెలికాప్టర్ ప్రమాదంలో ఏడుగురు చనిపోవడం, ముంబై లోకల్ ట్రైన్‌లో నుండి రైలు పట్టాలపై పడిపోయి ఐదుగురు చనిపోవడం, ఆర్‌సిబి జట్టు విజయోత్సవ వేడుకలలో క్రికెట్ అభిమానులు 11మంది చనిపోవడం ఆవేదన కలిగించే అంశాలన్నారు. నిర్లక్ష్యం కారణంగా, అజా గ్రత్త కారణంగా ఏ ఒక్క ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

పశు వైద్యాధికారి బషీర్ బదిలీ

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల పశు వైద్యాధికారి డాక్టర్.బషీరును కోసూర కు బదిలీ చేస్తూ పశువర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ దామో దర నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు ఆయన స్థానంలో మంచి కళ్ళు డాక్టర్ నాగర్జున దీపక్‌ను ఇన్చార్జిగా నియ మించారు.

టిడిపి పట్టణ అధ్యక్షుడిగా మహేష్

ప్రజాశక్తి - మంగళగిరి


పడవల మహేష్

మంగళగిరి టిడిపి పట్టణ అధ్యక్షుడిగా పడవల మహేష్ ను నియమించారు. మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పడవల మహేష్‌ను అధ్యక్షుడిగా నియమించినట్లుగా మంగళవారం టిడిపి నియోజకవర్గ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

యోగ డే నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయండి

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహిం చారు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. ఊహారాణి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన నిర్వహించాల్సిన యోగ డే (సా సా) స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే (సా సా) స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు అయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం రవిశంకర్, ఎంసిఓఎస్‌బి ఎం ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మలేరియా మాసోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని మారీస్‌పేట, లక్ష్మీనగర్ కాలనీలలో మలేరియా, ఫైలేరియా సిబ్బంది, వార్డు హెల్త్ సెక్రటరీలతో మలేరియా మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రజలలో దోమల పట్ల, మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. స్థానిక మారీస్ పేట నల్లమోతు చెంచు రామనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మలేరియా మాసోత్స వాలపై అవగాహన కల్పించారు. 2027 నాటికి భారత దేశంలో మలేరియా పూర్తిగా నిర్మూలించాలని, 2030 నాటికి మలేరియా రహిత భారత దేశంగా ఏర్పడాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ కరీముల్లా, ఎన్‌సిసి ఆఫీసర్ పులిభాస్కరరావు, ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాసరావు, మలేరియా ఫైలేరియా విభాగాల సిబ్బంది వంగల పున్నారెడ్డి, ఎస్ ఉమాకాంత్, ఎ బాలచంద్రమౌళి, జి రవికుమార్, డి శ్రీనివాసరావు డి. నాగమల్లేశ్వరరావు, బి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి- తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్ల ఆరోగ్య పరిరక్షణ కోసం మంగళవారం మంగళగిరి పట్టణంలోని దేవస్థానం వద్ద గల రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదికలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వీరికి ఈఎస్‌ఐ, ఈపీఎఫ్ వంటి సౌకర్యాలు వున్నందున నగర పాలకసంస్థ పూర్తిస్థాయిలో కార్మికులకు సంబంధించిన ఇబ్బందులు ఇతరత్రా సేవ అందించేందుకు గాను థర్డ్ పార్టీ అగ్రిమెంట్ చేసుకుని ఒక ప్రైవేటు ఏజెన్సీతో టైఅప్ అయిం ది. దీంతో కార్పొరేషన్ అధికారులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో కార్మికులకు గుండె, చర్మ, సాధా రణ వ్యాధులకు సంబంధించి ఈఎస్ఐ హాస్పటల్, కామినేని హాస్పటల్ వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహిం చారు. కాగా వైద్యశిబిరాన్ని, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్ సందర్శిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల కోసం ఈఎస్ఐ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.

27న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండల పరిషత్ కార్యాలయంలో ఽ27న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో మండలాధ్యక్షులు ధర్మరాజుల చెన్న కేశవులు అధ్యక్షతన మధ్యాహ్నం 02:30 నుంచి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సభ్యులు విధిగా హాజరుకావాలని కోరారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి మనోహర్


రైతులకు తైవాన్స్ పేర్లను అందజేస్తున్న మంత్రి మనోహర్

ప్రజాశక్తి - కొల్లిపర

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు శనివారం కొల్లిపర మండల పరిధిలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రైతుల పండించిన ధాన్యం 75 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రూ.12,800 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. మండల పరిధిలోని చక్రాయపాలెం జెముడు మాడు దావులూరు తోములూరు గ్రామాల్లో రూ.35 లక్షలతో చేపట్టిన పంట కాలువల ఆధునికీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరం పద్మావతి మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ సిద్ధార్థ, వేమూరు డిసి నీటి సంఘాల అధ్యక్షులు ఏడుకొండలు జనసేన నాయకుడు నారాయణరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

ప్రజాశక్తి - తెనాలి

గత ప్రభుత్వంలో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. తెనాలి-నారాకోడూరు మార్గంలో రూ.3 కోట్లతో ఆధునికరించిన రోడ్డును మంగళవారం ఆయన ప్రారంభించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేదే కూటమి ప్రభుత్వమని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కౌన్సిలర్ గోగిరెడ్డి మానస రెడ్డి, కె జయపాల్, నాయకులు కనగాల నాగభూషణం, కె వాసుదేవ నాయుడు, జెట్టి రేణుక తదితరులు పాల్గొన్నారు.

విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసిన మంత్రి మనోహర్

స్థానిక చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను మంత్రి నాదెండ్ల మనోహర్ పంపిణీ చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యారంగంలో సంస్కరణలకు విద్యాశాఖా మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నరన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయినరాధిక, మండల విద్యాధికారులు డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ, వి.జయంతి బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రాజారెడ్డి, స్థానిక కౌన్సిలర్ గోగిరెడ్డి మానసా రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను, ఆస్తి ఆధారిత ఇంటి పన్నును వ్యతిరేకించండి

సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ


కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు


చినరావూరు స్థానికులతో మాట్లాడుతున్న 'సిటు' నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఆస్తి ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న సిపిఎం నాయకులు ఈ సందర్భంగా సిపిఎం రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికలకు ముందు అదానీ స్మార్ట్ మీటర్లను పగలగొట్ట మన్నారు. విద్యుత్ ఛార్జీలు ఇంటి పన్నులు పెంచమని వాగ్దానాలు చేసి అధికారానికి వచ్చిన నాటినుండి ఇప్పటి వరకు విద్యుత్ ఛార్జీలు రూ.15,485 కోట్లు, ఇంటి పన్ను రూ.784 కోట్ల భారాన్ని ప్రజలపై వేసి గత వైసిపి ప్రభుత్వం విధానాలని అమలు చేస్తు ఇంకా మరిన్ని భారాలను సిద్ధం చేస్తోం దన్నారు. ఇప్పుడు ఉన్న డిజిటల్ మీటర్లు బాగానే పని చేస్తున్నా ఆదానీ లాభాల కోసం అధికార పార్టీ నాయకుల కమిషన్ల కోసం రూ.వేలు ఖరీదు చేసే స్మార్ట్మీటర్లను రూ.15 వేలకు ప్రజలకు అంటగట్టి రాష్ట్రప్రజల మీద రూ.25వేల కోట్ల భారం వేస్తున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల వలన భవిష్యత్తులో ప్రజల మీద అదనపు భారాలు పడతాయని ఈ మీటర్లకు ముందుగానే రీఛార్జ్ చేసుకోవాలని రోజులో గంట గంటకు యూనిట్ రేట్లు పెరుగుతూ, ముందుగానే రీఛార్జ్ చేయించుకున్న దానిలో నుండి మనకు తెలవకుండానే కట్ అవుతూ మన జేబులకు చిల్లులు పడతాయని దీనివల్ల పేదలు కరెంటుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడు తుందని తెలిపారు. మంగళగిరి కార్పొరేషన్‌కు టార్గెట్లు పెట్టి ఇళ్లకు కొలతలు వేస్తూ ఇంటి పన్నులు 30 నుంచి 50శాతం వరకు పెంచుతున్నారనీ, స్మార్ట్ మీటర్లను ఆస్తి ఆధారిత ఇంటి పన్ను విధానాలను వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు ముసలి పకీరయ్య మండల నాయకులు పి. ప్రసాద్ శాఖకార్యదర్శి గడ్డం అజయ్ కుమార్ సి.జనార్ధనరావు కె.ఆంజనేయులు సి. సీతా రామాంజనేయులు డి. పద్మనాభశర్మ వి.సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి రూరల్

ఆధాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను అడ్డుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక చినరావూరు 13వ వార్డులో మంగళవారం స్మార్ట్ మీటర్లు వద్దంటూ కరపత్రాలు పంపిణి చేశారు. బి ఆర్ అంబేద్కర్ కూడలివద్ద పిల్లి ప్రేమరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి యంగ్రపాటి అశోక్‌కుమార్, కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా మీటర్ల మార్పిడి జరుగుతోందన్నారు. ఇకపై విద్యుత్ రీడింగ్‌కు ఎవరూ వచ్చే పరిస్థితి లేదన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపులకు సెంటర్లు కూడా వుండవన్నారు. కొత్త విద్యుత్ మీటర్లలో వారికి అనుకూలమైన సాఫ్ట్‌వేర్ సంక్షిలిప్తం చేయనున్నారని చెప్పారు. ఇంటి నిర్మాణంలో మార్పులు, చేర్పులు ఉంటే 20 శాతం అపరాధరుసుం కట్టాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సరళకుమారి, లలిత, దీనమ్మ, శోభ, శాంతకుమారి, బేబి, విజయ, సౌభా గ్యం, లక్ష్మి, బుజ్జి, చిన్న మంగమ్మ, శివమ్మ, పసి, ప్రవీణ్, ఎలీషా, సురేష్, బాబి, ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

196వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మి కులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 196వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఉప్పు కాశమ్మ,వేముల లక్ష్మీ,దేరంగుల రమణ, డి స్వర్ణకుమారి, ఎం. శారద కూర్చున్నారు. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరైన కాదని విమర్శించారు. కార్మికుల సమస్యను పరిష్కారానికి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బి సూర్యప్రకాష్,ఎం గురవయ్య, ఎస్కే భాషా, పిచ్చియా, రమాదేవి,దుర్గాభవాని, నాగేశ్వం రావు, సాంబయ్య, శివమ్మ హిమాంబి,సారమ్మ, గుంజి రామ్ కొండయ్య, పాల్గొన్నారు.


దీక్షల్లో కూర్చున్న ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు


అర్జీతో నిరసన వ్యక్తం చేసిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

'తల్లికి వందనం' వర్తింపజేయాలని కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

తల్లికి వందనం పథకం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వర్తింపజేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం అర్జీలు పెట్టి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పారిశుధ్య కార్మికులకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంగళగిరి పట్టణ అధ్యక్షురాలు కే వెంకటేశ్వరమ్మ, నాయకులు వై శివ నాగేశ్వరావు, ఎం.నాగార్జున పాల్గొన్నారు. అనంతరం అర్జీలను కార్పొరేషన్ కార్యాలయంలో అందజేశారు.

ఎంటిఎంసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళవారం పని విరామ సమయంలో ఎంటిఎంసి మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రబాలెం సచివాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి పాల్గొని మాట్లాడుతూ తల్లికి వందనం మున్సిపల్ కార్మికుల బిడ్డలకు కూడా వర్తింప చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల ఆదాయ పరిమితిని మినహాయిస్తూ ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 26నిఅమలు జరపాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం మారితే తమను పర్మినెంట్ చేస్తారని ఎదురు చూస్తున్న మున్సిపల్ కార్మికులకు నిరాశ ఎదురవుతోందని అన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజధాని ప్రాంత మున్సిపల్‌వర్కర్స్ యూనియన్ నాయకులు టి.బాబు, ఓరామా రావు, టి ఆదిలక్ష్మి, కే కోటే శ్వరి, ఎన్‌దివ్య, మేడశీను, చిన్నశీను, కొండలు, వెంకటేశ్వర రావు, శివకోటి పాల్గొన్నారు.

కిల్కారి కాల్ సేవలు ప్రయోజనకరం

ప్రజాశక్తి - తెనాలి

కేంద్ర ప్రభుత్వం గర్భిణిలు, బాలింతల సంక్షేమం కోసం నూతనంగా ప్రవేశపెట్టిన కిల్కారికాల్ సేవలు ప్రయోజనకరమని ప్రోగ్రాం ఆఫీసర్ రాజు పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మ పేట అర్బన్ హెల్త్‌సెంటర్‌లో మంగళవారం కిల్కారికాల్ ప్రోగ్రాం పై ఏఎన్ఎంలు, ఆశావర్కర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిల్కారి కాల్ ముఖ్యఉద్దేశ్యం, సాధించవలసిన లక్ష్యాలపై ఆరోగ్య సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ రాజు మాట్లాడుతూ కిల్కారి కాల్ ప్రోగ్రాం ద్వారా తల్లీ బిడ్డల ఆరోగ్య సమాచారం అందించబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, ఎస్టిఎస్ రవి కుమార్, హెచ్వి విజయ కుమారి పాల్గొన్నారు.

రైతులు సంక్షేమ పథకాలు అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - పెదకాకాని

ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క రైతు అందిపుచ్చుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రమణ కుమార్ అన్నారు.మంగళవారం పెదకాకానిలోని రైతు సేవా కేంద్రంలో నూతనంగా విధుల్లోకి చేరిన రమణ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు ఎవరైతే అర్హత ఉండి ఈకేవైసీ కానివారు, నల్ల బార్లీ పొగకు విక్రయించడానికి నమోదు చేసుకోని వారు సమీప రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా ఆ పంటను కొనడానికి ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. తొలకరిలో భూసార పరీక్షలు చేయించుకుని రైతులు వ్యవసాయ క్షేత్రాలలో తమకు అనుకూలమైన పంటలను వేసి సస్యరక్షణ చర్యలకు ఎప్పుడు వ్యవసాయ కేంద్రాలతో అనుసంధానమై ఉత్తమ దిగుబడులను సాధించాలని ఆయన సూచించారు.

పొనుగోటి మౌనికకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మకాలజి డిపార్టుమెంటు అసిస్టెంట్ ప్రొఫెసర్ పొనుగోటిమౌనిక కు కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ విశ్వ విద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. కె.ఎల్.కాలేజి ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ ప్రిన్సిపల్ గుంటుపల్లి చక్రవర్తి పర్యవేక్షణలో ఇథిలీన్ గ్లైకాల్ ప్రేరిత యురోలిథియాసిస్ అనే అంశం పై విస్టార్ ఎలుకలలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ సాధించారన్నారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఛైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు డాక్టరేట్ పొందిన అధ్యాపకులు 13 మంది ఉండటం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి తోడ్పడుతుందని అన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ హెచ్.ఒ.డి. డాక్టర్ దేసు బ్రహ్మ శ్రీనివాస రావు, సహచర అధ్యాపకులు, సిబ్బంది, డాక్టరేట్ సాధించిన పొనుగోటి మౌనిక కు అభినందనలను తెలియచేశారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన వారాధి రవితేజ అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో మంగళ వారం పిహెచ్‌డి పట్టా అందించిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి. నాగభూషణం తెలిపారు. బోరేట్ సిలికేట్ ఫాస్పేట్, గ్లాసెస్ ఫర్ ఆప్టో ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్ (ఎల్ఈడి) అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలియజేశారు. ఈ విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ మోడెం శ్రీనివాసులు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 3 ఎస్‌సీఐ ఇండెక్స్ జర్నల్స్‌లో పేపర్స్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఈయన విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మీడియా సెంటర్‌లో అసిస్టెంట్ మీడియా మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేసారు. డాక్టరేట్ పొందిన వారాధి రవితేజను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



పిహెచ్‌డి పట్టా అందుకుంటున్న రవితేజ

'తల్లికి వందనం'పై విమర్శలు తగవు

ఎమ్మెల్యే గళ్ళా మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనంను అమలు చేస్తే అది చూసి తట్టుకోలేని వైసిపి నేతలు మంత్రి నారా లోకేష్‌పై అసత్య విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు తల్లికి వందనం ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది ఉంటె అంతమందికి "తల్లికి వందనం" డబ్బులు జమచేస్తున్నారని తెలిపారు. వైసిపి హయంలో కూడా రూ.13 వేలు ఇచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి ఇచ్చారని, కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసారన్నారు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్

మంగళగిరి వంద పడకల ఆసుపత్రి

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో కూటమి ప్రభుత్వం సుమారు రూ.138 కోట్ల నిధులతో మంగళగిరిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అధికారులకు సూచించారు. మంగళవారం నగరంలోని ఆటోనగర్ ఏపీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న ఏడాది నాటికి రోగులకు వైద్య సేవలు అందించేలా అధికారులు తమ వంతు కృషి చేయాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖపట్నం విచ్చేయనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పీఎస్ గిరీషా, చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మజుందార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



మహిళల భద్రత, రక్షణ, హక్కుల పరిరక్షణకై రాష్ట్ర మహిళా కమిషన్లను, సంబంధిత ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ జాతీయ మహిళా కమిషన్ కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు. మంగళవారం రాత్రి మంగళగిరి వద్ద ఉన్న రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయాన్ని అర్చన మజుందార్ కలసి సందర్శించారు. కమిషన్ కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరుని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ శైలజ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుకు వివరించారు. అనంతరం స్వధార్ హోమ్‌లలో పునరావాసం పొందుతున్న బాధిత మహిళలతో జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ సమావేశం అయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలు , ఇతర సహాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్చన మజుందార్ విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్ కు రాష్ట్రం నుండి వివిధ అంశాలపై మహిళలు అందించిన పిర్యాదులకు సంబంధించి మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం నిర్వహణ నిమిత్తం కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటిస్తున్నట్టు తెలిపారు. బుధవారం గుంటూరులో మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం 60 ఫిర్యాదులు , గురువారం తిరుపతిలో 60 ఫిర్యాదులపై మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో విచారణ చేసి పరిష్కార దిశగా సూచనలు జారీ చేయడం జరుగుతుందన్నారు. బాధిత మహిళల భద్రతకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తూ జాతీయ మహిళా కమిషన్ , రాష్ట్ర మహిళా కమిషన్ 24 గంటలు మహిళలకు అందుబాటులో వుంటుందన్నారు. మహిళల హుందాతనానికి భంగం కలిగేలా వాఖ్యానించటం చాలా పెద్ద నేరమని , ఇటీవల రాష్ట్రంలో మహిళలను కించపరిచేలా టీవీ చర్చా కార్యక్రమాల్లో వ్యాఖ్యానించడంపై జాతీయ మహిళా కమిషన్ ఇప్పటికే సుమోటాగా కేసు నమోదు చేయడం జరిగిందని , దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రెటరీ (ఇన్ఛార్జి) అనురాధ , రాష్ట్ర మహిళా శిశి సంక్షేమ శాఖ కార్యాలయ ఈడి ప్రవీణ్ , ఏడి కుమారి పాల్గొన్నారు.

జిఎస్‌టి వసూళ్లను మెరుగుపర్చండి

శాఖల మధ్య సమన్వయపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



జిల్లాలో జిఎస్‌టి (స్టేట్ టాక్సు) వసూళ్ళు మరింత మెరుగ్గా జరిగేలా రిజిస్ట్రేషన్స్, రిటర్న్, కలెక్షన్స్ కు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర పన్నుల అదాయం పెంపుదలలో భాగంగా జిల్లాలో గూడ్స్ సర్వీస్ రంగాల నుంచి జీఎస్టీ సక్రమంగా వసూలు జరిగేలా జిల్లా శాఖలు సహకరించాలన్నారు. మున్సిపల్ , పంచాయితీలలో కాంట్రాక్టర్ల నుంచి మినహాయించిన టిడిఎస్ ను పెండింగ్ లేకుండా ప్రతి నెల 20వ తేది లోపు జీఎస్టీ శాఖకు ఖచ్చితంగా జమ జరిగేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు, సర్వీస్ రంగాలలో శాఖలు వారీగా జిఎస్‌టి అధికారులు కోరిన సమాచారంను వారం రోజుల్లో జిల్లా అధికారులు అందించాలన్నారు. జిఎస్‌టి పన్ను చెల్లించని వ్యాపారుల నుంచి రికవరీ చేయటానికి బ్యాంకులు అవసరమైన సమాచారంను జిఎస్‌టి శాఖకు అందించాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలలో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు సకాలంలో జిఎస్‌టి చెల్లించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మైనింగ్ మరియు రవాణా వంటి రంగాలలోని వ్యాపారులు పన్ను ఎగవేతకు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఆదాయం పెంపుదలకు కాంట్రాక్టర్లు స్థానికంగా వనరుల సేకరణను ప్రోత్సహించేలా దిశ నిర్దేశం చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభించబడిన, ప్రక్రియలో ఉన్న వివిధ ప్రాజెక్టుల వివరాలు, భవిష్యత్ ప్రాజెక్టులు మరియు సంబంధిత జీఎస్టీ చెల్లింపు వివరాలను ఇంజనీరింగ్ విభాగాలు మరియు పరిశ్రమల శాఖ అధికారులు అందించాలన్నారు. డిఫాల్టర్లు మరియు టీడీఎస్ రిటర్న్,చెల్లింపు డిఫాల్టర్లు తదుపరి పనుల టెండర్లలో ప్రవేశించకుండా ఎటాచ్‌మెంట్‌లుకు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు అవసరమైన సహకారం అందించాలన్నారు. వత్తి పన్నును పర్యవేక్షించడానికి సంబంధిత శాఖలు వివరాలను జిఎస్‌టి శాఖ కు అందించాలన్నారు. పన్ను డిఫాల్టర్ల ఎటాచ్ చేసిన ఆస్తులు రిజిస్ట్రేషన్లు నిలుపదల చేసేలా రిజిస్ట్రేషన్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. రికవరీలకు రెవెన్యూ, పోలీస్ శాఖలు జిఎస్‌టి శాఖకు అవసరమైన సహకారం అందించాలన్నారు. సమావేశంలో సూచించిన అంశాలపై అన్ని శాఖలు నెల తరువాత జరిగే తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోని వివరాలు అందించాలన్నారు. జిఎస్‌టి (రాష్ట్ర పన్నుల) గుంటూరు డివిజన్ జాయింట్ కమిషనర్ డి శ్రీలక్ష్మి, డివిజన్ 2 జాయింట్ కమిషనర్ బీ గీతామాధురి డివిజన్ పరిధిలోని సర్కిల్స్ వారీగా ఉన్న గూడ్స్, సర్వీస్ రంగాలకు చెందిన పన్ను వసూళ్ళు, జీఎస్టీ వసూళ్ళు మెరుగుదలకు ప్రభుత్వ శాఖల నుంచి అందించాల్సిన సమాచారం, సహకారంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్, సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి బసు, నగరపాలక సంస్థ ఇన్ చార్జి కమిషనరు ఓబులేషు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్ ఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నందిగం సురేష్‌కు అస్వస్థత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ మంగళవారం రాత్రి అస్వస్థ తకు గురయ్యారు. పలు కేసుల్లో నిందితుడుగా ఉండి రిమాండ్‌లోఉన్న సురేష్ గత కొన్ని రోజులుగా గుంటూరు జిల్లా జైలులో ఉన్నారు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో పోలీసులు ఆయన్ను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు ఆయనకు చికిత్సలు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యేకు ముస్లిమ్ న్యాయవాదుల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : వక్ఫ్ బోర్డు అంజుమన్ - ఏ - ఇస్లామియా షాపింగ్ కాంప్లెక్స్‌లో ముస్లిం న్యాయవాదుల ఆఫీసుల కొరకు సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాతిపదికన అద్దెకు, గదుల నిర్మాణానికి సహకరించాలంటూ మంగళవారం ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు షేక్. అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును కోరారు. ఈ సందర్భంగా వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం న్యాయవాదులు నసీమా, అలీబాషా, పఠాన్ కరీంబాషా, ఇమాంబి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

అరకు కాఫీ అవుట్ లెట్‌కు ప్రభుత్వ రాయితీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకంలో భాగంగా నేటివ్ అరకు కాఫీ అవుట్ లెట్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందని ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ఇ వెంకట్రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఈ కాఫీ షాప్ యొక్క ప్రాజెక్టు విలువ గరిష్టంగా రూ 3.50 లక్షల రాయితీతో రూ 10 లక్షల వరకు రుణం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా కాఫీ షాప్ నిర్మాణం, షాప్ కి అవసరమైన ప్రాసెసింగ్ పరికరాలు, పాత్రలు, ఉపకరణాల కొనుగోలుకు మాత్రమే రాయితీ అందజేయడం జరుగుతుందని, ఈ పథకం జిల్లాలోని సెర్ప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక, అమలు బాధ్యత ప్రభుత్వం అప్పగించడం జరిగిందన్నారు. ఉత్సాహవంతులు ఎవరైనా సంబంధిత జిల్లా, మండల సెర్ప్ సిబ్బందిని లేదా ఫుడ్ ప్రాసెసింగ్ జిల్లా రిసోర్స్ పర్సన్ లను సంప్రదించాలని, ఈ పథకం కింద డ్వాక్రా సభ్యులు, యువత, సామాజిక సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఎల్పీఎస్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

అధికారులకు ఎడిసి సిఎండి ఆదేశాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదు పాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి లక్ష్మీపార్థసారథి ఆదేశాలు జారీచేశారు. మంగళవారం ఆమె రాజధానిలోని జోన్-2, 7 ఎల్పీఎస్ లే అవుట్లను పరిశీలించారు. జోన్-1లో అబ్బరాజుపాలెం, నెక్కల్లు, తుళ్లూరు, శాఖమూరు గ్రామాల పరిధిలో 2.85 వేల ఎకరాలలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను తనిఖీ చేశారు. జోన్ - 7లో కొండమరాజుపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామాలలో 2.6 వేల ఎకరాలలో చేపట్టాల్సిన లే అవుట్ల అభివృద్ధికి ఇంజనీరింగ్ అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. రాజధాని రైతులకు అభివృద్ధి చేసి ఇవ్వవలసిన లే అవుట్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారి సిహెచ్ ధనుంజయకు ఆదేశాలిచ్చారు.